# నీతో రాలేను...!

మాథుర్‌ని ప్రేమించి తన హృదయాన్ని అర్పించి పరిస్థితులు అనుకూలించక పోవటంతో షైనీ వేరొకవ్యక్తిని పెళ్లాడాల్సి వచ్చింది. అతను అబ్రహాం! అమెరికాలో ఎం.ఎస్. చేసి ఇండియా తిరిగొచ్చి ఇండస్ట్రీ స్థాపించి వ్యాపార రంగంలో నెంబర్‌వన్‌గా చెలామణి అవుతున్న లక్కీఫెలో

అబ్రహం అందగాడు. సొసైటీలో గౌరవ మర్యాదలున్న వ్యక్తి! సిరిసంపదలు అంతస్థుకి తక్కువ లేదు.

సిటీ నడిబొడ్డున ఖరీదైన బంగళా...రెండు ఎ.సి. ఇంపోర్టెడ్ కార్లు... ఇంటి ముందు గూర్ఖావాడు..హైక్లాస్ వ్యక్తి అబ్రహం.

షైనీఅనుక్షణం భర్త సాన్నిహిత్యాన్ని పొందును కోరుకుంటుంది. అబ్రహం నెలకి ఇరవై అయిదు రోజులు అందుబాటులో వుండడు. బిజినెస్ వ్యవహారాల మీద దేశాలు పట్టి తిరుగుతూంటాడు.

వెంటరమ్మంటే షైనీకి ఇష్టంలేదు. తన్ను ఏ స్టార్ హోటల్లో ఎ.సి.రూమ్‌లోనోవుంచి బిజినెస్ పనుల మీద తిరిగే భర్త వెంట ప్రాణం లేని కొయ్య బొమ్మలా వెళ్లటం సుతరామూ ఇష్టం లేదు.

కట్టుకున్న భర్తలో ఆమె కోరుకున్న లక్షణాలు బొత్తిగా లేవు. మేరేజ్ అయిన పదేళ్లగా సర్దుకు పోలేక విలవిలలాడిపోతోంది. విరహంతో ఎన్నో వంటరి రాత్రులు గడిపింది.

వైవాహిక జీవితంలో సరసం సెక్స్ వంటి వాటి పట్ల అబ్రహమ్‌కు విముఖత వున్నట్టు పసికట్టింది.

తనవాంఛ తీరటం లేదు. కోరికలు ఎండమావిగా మిగిలిపోతున్నాయ్. మనసు శరీరం ఎండి పోబోతోంది. ఇలా ఎన్నేళ్లు? ... సుఖం లేని బ్రతుకెందుకు? అన్పిస్తోంది షైనీకి!

షైనీ వంటి ఛార్మింగ్ లేడీకి ఇలాంటి భర్త లభించటం ఒక విధంగా పనిష్మెంటే!

తనలో కోరికలు రగిలి చప్పచల్లారిపోతున్నయ్. మనసు, తీరని కోరికల కుంపటిలా వుంటోంది.

ఈ విరహాన్ని జీవితాంతం భరించాల్సిందేనా అనే దిగులు షైనీని కలవరపెడుతోంది.

అబ్రహం తనకు అన్నీ ఇచ్చాడు. కానీ తనకు శారీరక మానసిక సుఖాన్ని ఇవ్వలేక పోతున్నాడు. పక్కమీద గడిపే కొద్ది రాత్రులు మెకానికల్‌గా వుంటాడు. మూడీగా వుంటాడు. ఒక ఆలింగనం లేదు. చుంబనం లేదు. విరహాగ్నిలో శలభంలా మాడి మసైపోక తప్పటం లేదు.

తన మనసును మనసులో కోరికలను అర్థం చేసుకోడు అబ్రహం! ఎంతకీ అతని దృష్టి వ్యాపారం మీదనే! తనను గాలికొదిలే సాడు. వంటరి జీవితం 'బోర్' అన్పిస్తోంది.

చాలా ఏళ్ల తర్వాత మాధుర్ గుర్తొచ్చాడు. అతని తీరే వేరు. అతనిలో ఎన్నో కోరికలున్నాయ్. వాటిని తల్చుకుంటూ మార్గం కోసం తనకు దగ్గరవాలని ఎన్నో సార్లు విఫల యత్నం చేసాడు. తాను సహకరించకపోవటంవల్లే ఇద్దరూ ఒకటికాలేక పోయారు. పెళ్లికి ముందు సెక్స్‌లో పాల్గొనటం షైనీకి బొత్తిగా నచ్చని విషయం!

చెట్టా పట్టాల్ వేసుకుని పార్కుల వెంట తిరిగినా... క్లబ్బులకు పెబ్బులకు వెళ్లి డ్రింక్స్ తోసుకొని డాన్స్ చేసినా మాధుర్‌ని దూరంగానే వుంచింది. అతనికి లొంగ లేదు. అతనితో హుసేన్ సాగర్‌లో బోటుషికారు ఓ మధురమైన అనుభూతి. ఎన్.టి.ఆర్. గార్డెన్లో మాధుర్ ఒడిలో పడుకుని ఎన్నో తీయని ముచ్చట్లు చెప్పుకుని కలలు కన్నారు. వూహల్లో తేలిపోయారు.

ఇప్పుడు మాధుర్ ఎక్కడున్నాడో... అతనికి తాను గుర్తుందోలేదో!

కాలింగ్‌బెల్ సౌండుని విని లేచి వెళ్లి తలుపు తోసింది షైనీ!

గుమ్మంలో ఎదురుగా మాధుర్!

తన కళ్లను తానే నమ్మలేక పోయింది షైనీ! ఇది కలా నిజమా? క్షణం క్రితమే గుర్తొచ్చాడు. ఇప్పుడేమో కళ్ల ఎదుట సాక్షాత్కరించాడు.

శిలా ప్రతిమలా నిల్చుండి పోయింది షైనీ! నోటి మాట రాలేదు. తన చేతిని గిల్లి చూచుకుంది! ఇది కలా నిజమా వైష్ణవ మాయా? అన్పించింది.

మాధుర్ నవ్వేడు! అతని చిరుదరహాసాన్ని తిలకించి ఏన్నేళ్లయింది? లోపలికి స్వాగతించాలనే విషయం మరచి అతడినే కళ్లార్పకుండా చూస్తోంది.

చొరవ తీసుకుని మాధుర్ లోపలికి నడిచాడు. నేరుగా వెళ్లి సోఫాలో కూర్చున్నాడు. చేతిలో బ్యాగ్ టీపాయ్‌మీద వుంచాడు.

'దాహంగా వుంది'.... పెదాలు దాటి అతని గుండె లోతుల్లోంచి వచ్చిన అతని మాటలకు తుళ్లి పడింది.

ఫ్రిజ్‌లో వాటర బాటిల్ తెచ్చి అందించింది! సీసా ఎత్తి పోసుకుతాగి దాహం తీర్చుకున్నాడు.

'ఆకలిగా వుంది'... మాధుర్ మాటలు మూగ దానిలా వింటూ మర బొమ్మలా నడిచి కిచన్లో కెళ్లి హాట్‌పాక్ లోవున్న వేడి వేడి ఇడ్లీ ప్లేట్‌లో పెట్టి తెచ్చింది.

ఇడ్లీ అరగించాడు. వెనక్కువాలి సోఫాలో రిలాక్సయ్యాడు. మరుక్షణంలో హాట్ కాఫీ కప్పులో తెచ్చి ఇచ్చింది.

'నేనింకా బేచ్‌లర్‌నే' కాఫీ చప్పరిస్తూ చెప్పాడు.

'నా పెళ్లికి రాలేదేం' నోట్లోంచి పెగుల్చుకొచ్చినయ్

'నేనెక్కడో నార్త్‌లో వున్నాను. సారీ! రాలేక పోయాను. నువ్వెలా వున్నావ్ షైనీ-'

అతని పలుకరింపులు ఆత్మీయత షైనీ హృదయ తంత్రులను మీటినట్టన్పించింది. అతను తన చెంత వుంటే ఈ ప్రపంచమే కన్పించేది కాదు.

'కూర్చో..' చేయి పుచ్చుకు గుంజాడు.

షైనీ తూలి మాధుర్ వడిలో వాలింది! వెంటనే కలవరపడుతూ పక్కకు జరిగింది.

'షై ఫీలౌతున్నావా?' అంటూ కొంటెగా తన కళ్లల్లోకి చూసిన మాధుర్ చూపుకి ఐస్ ముక్కలా కరిగి పోతున్నట్టున్పించింది.

'కాదామరి!.... నేను నీ స్వతం కానప్పుడు... పరాయి దాన్నే'

'చిల్లనా?' అడిగేడు

తలొంచుకున్న షైనీ చుబుకాన్ని చేత్తో పైకెత్తి 'నన్ను కాదనుకున్నావ్. నువ్ సుఖపడుతున్నావన్పించటం లేదు' అన్నాడు.

అతని మాట తుమ్మముల్లులా గుండెలో గుచ్చుకుంది. సిగ్గుతో సగంచచ్చి పోయినట్టన్పించింది.

తన బర్త శృంగారాభిలాషి కాదనీ ప్రియుడితో ఎలా చెప్పటం? సరసం తెలీని మూర్ఖుడని వెల్లడించడం ఎలా?

'నువ్వెప్పుడొచ్చావ్?' మాటమార్చే ధోరణిలో అడిగింది.

'నేరుగా ఇక్కడికే వచ్చాను.'

'అడ్రసు ఎట్లా కనుక్కున్నావ్?-

'నేను పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వున్నవాడిని. అందునా సి.ఐ.డి. బ్రాంచ్‌లో వున్న నాకు ఆఫ్ట్రాల్ నీ గురించి వివరాలు తెల్సుకోవటం కష్టమేం కాదు. నాకీవూరు ట్రాన్స్ఫరైంది'.

ఆ మాట విన్న షైనీ నెత్తిన పిడుగుపడ్డట్టన్పించింది. అమ్మో ఇక్కడే ఈ వూళ్లోనే వుంటే.. రోజూ తన వద్దకు వస్తూ పోతూ వుంటాడా?.. భయంతో షైనీ శరీరం వణికింది.

ఇప్పుడే వస్తానంటూ మేడ మీద తన బెడ్‌రూమ్ వైపునడిచింది.

ఒక వేపు ఆనందం... మరో వైపు భయం!

ఒకనాటి ప్రియుడు... తనికిప్పుడు పరాయివాడు. తను మరో మగాడికి భార్య!

కలవరపడుతున్న మనసును అదుపులో వుంచుకునే ప్రయత్నం చేస్తూ మాధుర్‌కి ఇష్టమైన డ్రెస్ బీరువాలోంచి తీసి బెడ్‌మీద వుంచి పక్కనే వున్న నిలువుటద్దం ముందు నిలబడి వంటినున్న గుడ్డలు విడిచింది. బ్రాహుక్స్ తీసింది. గుడ్డలన్నీ జారి నేలమీద పడినయ్.

అద్దం ముందు నగ్నంగ నిలబడి తన అందాన్ని తనితీరా చూసుకుంటోంది. తలుపు చాటునే వున్న మాధుర్ శరీరం వేడెక్కింది. మనసులో కోరిక చెలరేగింది.

అడుగులో అడుగేస్తూ పిల్లిలా నడుస్తూ వెనకగా వెళ్ళి చంకల కింద నుండి చేతులు పోనిచ్చి షైనీని తనదాన్ని చేసుకున్నాడు. షైనీఅందమైన మృదువైన అధరాలను తన పెదవులతో మూసేసాడు.

షైనీ శరీరం ఇప్పుడు తన ఆధీనంలో వుంది. షైనీ సిగ్గుతో గింజుకోలేదు. తప్పించుకోవాలనే ప్రయత్నమూ చేయలేదు. మాధుర్ కౌగిలి స్పర్శకు మంచుకొండలా కరిగిపోతోంది.

ఈ సుఖాన్నే తాను కోరుకున్నది. ఇదే తనకు ఇన్నేళ్లుగా దూరమైంది. మనసును క్షోభకి గురి చేసింది.

షైనీ మాధుర్ చేతుల్లో నలిగిపోతోంది అతడ్ని అనకొండలా పెనవేసుకుంది.

'తలుపు తీసేవుంది' షైనీచెవి కొరుకుతూ.

'భయం లేదు. ఆయన సిమ్లా వెళ్లాడు. నైట్‌కొస్తారు.

ప్రియురాలని ముద్దులతో ముంచెత్తాడు శరీరాలు వశం తప్పుతున్నయ్.

ప్రక్కనే వున్న బెడ్‌మీదవాలిపోయారు. గాలిసైతం ఇద్దరి మధ్య జొరబడలేనంత దగ్గరగా గాఢంగా ఒకరికొకరు అతుక్కు పోయారు.

'నిన్ను చేసుకునుండాల్సింది మాధుర్... ' అమర సుఖాన్ని పొందుతూ మాధుర్‌ని నలిపేస్తూ అంది షైనీ!

'ఎప్పుడూనన్ను దూరంగానే వుంచావ్! ఇప్పుడెందుకో కరుణించావ్! షైనీని దూది పింజలా ఆడుకుంటున్నాడు. వేడి నిట్టూర్పులతో కసితో బుసలు కొడుతోంది షైనీ.

చేజిక్కిన అనందాన్ని ఇద్దరూ సంపూర్ణంగా వినియోగించుకోవటానికే తాపత్రయ పడుతున్నారు.

'నీ వేడి వాడి చూపులు... నీలోని కసి... నిట్టూర్పులు.. చూస్తుంటే..నువ్వు సుఖపడటం లేదన్పిస్తోంది షైనీ..' వళ్లంతా గాట్లుపెడుతూ కసిగా కొరికాడు.

నేనేం చెప్పలేను. నీ ఇష్టం వచ్చినట్టు నాతో ఆడుకో. నన్ను సుఖపెట్టు... నువ్వు ఆనందించు... రెచ్చిపోయి మాట్లాడింది.

షైని నాభిలో తన చిటికిన వేలుతో గుండ్రంగా తిప్పుతూ.. మరో చేత్తో చక్కిలిగింతలు పెడుతూ... కవ్విస్తూ రెచ్చగొడుతున్నాడు మాధుర్.

'నిన్నో మాట అడగనా మాధుర్...'

ఎగిసి పడుతున్న షైనీ గుండె మీద చేయి సుతారంగా రాస్తూ 'నిరభ్యంతరంగా అడుగు...మైకం కమ్మిన కళ్లతో బదులిచ్చాడు.

'నీతో వచ్చేస్తాను... నీవెంట నన్ను తీసుకెళ్లు క్షణం క్షణం ఈ ఇంట్లో నరకం అనుభవించలేను...'

ఆ మాటకి తుళ్లి పడ్డాడు మాధుర్. దూరంగా జరిగాడు లేచి పాంటు షర్ట్ వేసుకున్నాడు. బాగ్ వెంట తీసుకుని బదులు పలక్కుండా వీధిలోకి వెళ్లిపోయాడు.

షైనీ వేడి చల్లారింది. మాధుర్ చర్య అర్థంకాక విస్తుపోయింది. చీరెకట్టుకుని.... బాత్‌రూమ్ కెళ్ళొచ్చింది. షవర్ బాత్ చేసొచ్చి చీరె మార్చింది. వచ్చి మళ్లీ బెడ్‌మీద వాలిపోయింది.

ఎందుకో ఏడుపొచ్చింది. తాను తప్పే చేసినట్టు ఫీలైంది. మాధుర్‌కి తనను తాను అర్పించు కోకుండా వుండాల్సింది.

అంతాజరిగేక ఇప్పుడు విచారించేంలాంభం?

పొంగి వచ్చేదుఃఖాన్ని ఆపుకో ప్రయత్నిస్తూ దోసిట్లో ముఖాన్ని దాచుకుంది. తనను తాను నిందించుకుంది.

అవసరం తీర్చుకుని వెళ్లిపోయాడు మాధుర్! తిరిగి మళ్లీతన ముఖం చూడడు! ఫూల్... రాస్కెల్... ఇడియట్.. తనను దగాచేసాడు. వంచించాడు. దులుపుకుని వెళ్లిపోయాడు. దోచుకుని వెళ్లిపోయాడు.

తాను మైలపడిపోయింది. భర్తకు అన్యాయం చేసింది. తన ముఖాన్ని అబ్రహాంకి ఎలా చూపటం? అతనితో ఎట్లా సంసారం చేయటం? భయం షైనీని కుదిపేస్తోంది.

తానీ పనికి వొడిగట్టివుండాల్సింది కాదు. సాహసించి వుండాల్సింది కాదు. కానీ ఆ క్షణంలో బలహీనత దారుణంగా లొంగదీసుకుంది. ఏనాటికైనానిజం అబహ్రాంకి తెలిస్తే? అమ్మో!... తనను బ్రతకనిస్తాడా?

హూ! తాను చెప్తేకదా భర్తకి తెలిసేదీ! మాధుర్ చెప్పే ఛాన్సేలేదు. అంతా గప్‌చుప్‌గా వుంచితే?

నో! అబ్రహం అమాయకుడు. లైఫ్ పార్ట్‌నర్‌ని మోసగించడం దుర్మార్గం... తన జీవితాన్ని చేజేతులా పాడు చేసుకుంది. అనుకోకుండా మాధుర్ వచ్చి ప్రేరేపించాడు. రెచ్చిపోయి ప్రవర్తించాడు. ఛ! అతని తప్పేంలేదు. తాను సహకరించకపోతే అతను వచ్చిన దారినే వెళ్లి పోయివుండేవాడు.

మాధుర్ తన ప్రియుడు! ఎన్నో ఏళ్లకి కన్పించాడు. పాత రోజులు గుర్తికొచ్చినయ్. మోడైన మనసుని చిగురింపచేసాడు. తప్పు ఇద్దరిదీ!

కింద హాల్లో అలికిడి అయినట్టన్పించడంతో షైనీ బెడ్‌రూమ్‌లోంచి వచ్చి మెట్లు దిగి హాల్లోకొచ్చింది.

ఎదురుగా మాధుర్! మళ్లీ ఎందుకొచ్చినట్టు?

‘త్వరగా డ్రెస్ చేసుకో... వెళ్దాం! నీ కోసం టాక్సీ తెచ్చాను. ఇల్లు దొరికే వరకు ఏదైనా లాడ్జీలో వుందాం... గడగడా మాట్లాడాడు.

అతడిని చూడగానే షైనీ చిరాకుపడింది. కోపంతో వూగిపోయింది.

'మాధుర్! షటప్ అండ్ గెటవుట్!' గావుకేక పెట్టింది.

నిర్ఘాంతపోయాడు. ఇంతలోనే షైనీకేమైంది? తనతో వచ్చేస్తానన్నది కదా!? ఇప్పుడిలా అడ్డం తిరిగిందేమిటి?

తనలో తాను గొణుక్కున్నాడు మాధుర్.

'షైనీ డియర్...'

'షటప్! క్షణికమైన వుద్రేకానికి లొంగి ఇప్పటికే ఒక ఘోరమైన తప్పిదం చేసాను. నీతో వచ్చి మరో దారుణానికి వడిగట్టలేను. నన్ను క్షమించు మాధుర్... వెళ్లి పో ప్లీజ్! మళ్లీ నాక్కన్పించద్దు... 'గిర్రునవెనుదిగిరింది షైనీ..'

షైనీ పరిస్థితేమిటో అర్థం కాక బైటికి నడిచాడు మాధుర్.

రాత్రి పదిగంటలు కావస్తోంది!

అబ్రహాం ఫ్లైట్ దిగి టాక్సీలో ఇల్లు చేరుకున్నాడు. సందడి లేకుండా ఇల్లాంతా నిర్మానుష్యంగా వున్నట్టన్పించింది.

ఎప్పుడు ఇంటికొచ్చినా చిరునవ్వుతో స్వాగతం పలికే షైనీ తానొచ్చి పావుగంటయినా కన్పించకపోవటం ఆశ్చర్యాన్ని కలిగించింది.

సూట్‌కేస్ టీపాయ్‌మీద వుంచి... 'టై' వదులు చేసుకొని కిచన్లోకి తొంగి చూసాడు అబ్రహం! షైనీ జాడ అవుపించలేదు.

షైనీ డియర్ అంటూ రెండు మూడు సార్లు కేకేసి మేడమెట్లెక్కి ఆమె బెడ్‌రూమ్‌లో కెళ్లాడు.

తన కళ్లను తానే నమ్మలేక పోయాడు. అక్కడి దృశ్యాన్ని చూచి అవాక్కయ్యాడు. నోట మాట కరువైంది.

షైనీ సీలింగ్ ఫాన్‌కి వురేసుకుని వ్రేలాడుతూ కళ్లపడింది.

ఆ స్థితిలో షైనీని చూడాల్సి వస్తుందని కలలో నైనా వూహించని అబ్రహం అమె పార్థివ శరీరాన్ని సమీపించి వ్రేలాడే ఆమె రెండు కాళ్లను తన చేతుల్లో ఇముడ్చుకుని బావురు మన్నాడు.

ఎంత పని చేశావ్ షైనీ?-నన్ను వంటరి చేసి వెళ్లిపోయావా...? ఎందుకిలా చేసావ్...? గుండెలు బాదుకున్నాడు అబ్రహం!

అబ్రహాం ప్రశ్నలను బదులు చెప్పేవారెవరు?-

-:(సమాప్తం):-

(స్వాతి వీక్లీ సరసమైన కథల పోటికి పంపగా సెలక్ట్ కాని కథ)